# సిల్వర్ జూబిలీ!

పండుగ పర్వాలు చేసుకోడంలో పేదవాడూ మొదలు ధనికుడిదాకా అందరికీ ఆనందం గానే వుంటుంది. అయితే ఎవరి ఆనందం వారిది; అలాగే వీరేశానిది కూడా.

సాయంకాలం పూట పిల్లగాలులు మెల్లగా వీస్తూవుండగా — భక్తకోటీ, శిష్య పరమాణువులూ మిత్రబృందం అంతా పరివేష్టించి రాగా — పరమేశం, గాలివాటుకి కాలునిసరా బయల్దేరి పార్కులో పచ్చని గడ్డిమీద చతికిలబడ్డాడు. కూడా వచ్చిన వాళ్లంతా చుట్టూతా కూర్చున్నారు.

ఆ బృందం అంతటికీ పరమేశం బ్రహ్మయ్య గారిలాంటి వాడైతే శ్రీధరం సిద్ధయ్య గారిలాంటివాడు. ఆ ఇద్దరినీ నమ్మినవాడు వీరేశం.

ఆ చలబాటు వేళప్పుడు బృందంలో వున్న వాళ్లంతా ఏవేవో విలాసపు కబుర్లు కులాసాకోసం చెప్పుకొంటున్నారు.

కొంతసేపటికి శ్రీధరం అడిగేడు: "జీవితం అంటే ఏమిటి?" అని.

"పుట్టుక పూర్తిచేసుకొనేందుకు శోభిస్తూ పుటలవారీగా తిరగేసే పుస్తకం" అని పరమేశం బదులు చెప్పేడు.

ఇది విన్న వీరేశం 'హుం' అనిబరువుగా నిట్టూర్చేడు. తాను కూడా మద్రాసు వచ్చి ఇరవై పాతిక సంవత్సరాలనుంచీ జీవితపు పుటలు తిరగేస్తూనే వున్నాడు కానీ కొత్త అధ్యాయం ప్రారంభం కాలేదు; ఎప్పుడో, ఏవిటో అనుకున్నాడు వీరేశం.

చిన్నప్పుడే సినిమామోజుపుట్టి వీరేశం మద్రాసుకి వచ్చేశాడు. ఎలాగైనాసరే హీరోవేషం వెయ్యాలన్న తలంపుతో వుండడాన్ని ఎవరెన్ని విధాల నచ్చజెప్పినా ఇంటికి తిరిగిరానని వీరేశం మొరాయించుకూర్చున్నాడు. పెళ్లిచేస్తే ఈ తిక్కంతా అణుగుతుందని తల్లిదండ్రీ తనైనవాళ్ళూ ఆలోచించి వీరేశానికి పెళ్ళిచేసేశారు. దాంతో వీరేశానికి మరీ బిరబిగుసుదనం ఎక్కువైంది. కారణం-

వీరేశం తల్లిదండ్రులకి ఒక్కగానొక్క బిడ్డ; అత్తవారికికూడా లేక లేక కలిగిన కూతుర్నిచ్చి చేసుకున్న అల్లుడు. అంచేత రెండిందాలా అల్లారుముద్దుగా అపురూపంగా చూసుకునేసరికి ఆడింది ఆటగా పాడింది పాటగా వీరేశానికి చెల్లుబడి కాసాగింది. పైగా-

వీరేశం లక్షాధికార్ల బిడ్డ, వేలసంపన్నులకి అల్లుడు, దానా దీనా కొద్దిపాటి తేడాలో కోటీశ్వరుడనే చెప్పాలి. అలాంటప్పుడు కోర్కెలు కొనసాగడానికి వీరేశానికి అడ్డూ అపూ ఏముంటుంది కనక? అందుకని పెళ్ళయిన వెంటనే పెళ్ళాంతోబాటు వీరేశం మద్రాసులోనే మకాం పెట్టేశాడు.

## 'భారవి'

అయితే ఎవరికితగ్గట్టు వాళ్ళు తామే ఆలోచనాపరులమనుకుంటే వాళ్ళకిమించిన ఆలోచనాపరులుకూడా తటస్థపడుతూ వుంటారు. అలాగే వీరేశం విషయంలోనూ. పెళ్లయినతరవాత పెళ్ళాంతో కూడా మద్రాసులో మకాం పెడితే తననెవరూ అడ్డు పెట్టేవారుండరని ఆలోచించిన వీరేశానికి ఆ ఆలోచనలన్నీ తలకిందులయేయి.

వీరేశం తల్లీ తండ్రీ అత్తామామా అందరూ కలిసి కుమ్మక్కయేరు. 'మద్రాసుకాపరం వద్దు, మనూరు పోదాం' అని వీరేశం పెళ్ళాం చేత పట్టుపట్టించేరు. అందువల్ల లాభంలేక పోయేసరికి ఆపిల్లదాన్ని మద్రాసునుంచితీసుకుపోయి మరి పంపమని బెదిరించేరు. కాని అలాకూడా పాచికపారిందికాదు. కొన్నాళ్ళు పోతే బుద్ధి మారి తానే వస్తాడని సమాధానపడి వూరుకున్నారు. అంతేకాకుండా వీరేశం మద్రాసు కాపరానికి ఎవరూ ఎలాంటి అడ్డూ చెప్పడం మానేసి, ఒక్కపిసరేనా ఇబ్బంది పడకుండా వుండేందుకు వీరేశానికి ఎప్పుడెంతడబ్బు కావాలంటే అంతా పంపుతూ వుండేవారు.

నిజానికి వీరేశానికిమాత్రం అంతకంటే కావలసిందేముంది? కోరినప్పుడు కోరినంత డబ్బు చేతిలోపడ్తూవుంటే చిత్తంవచ్చినట్లు ఖర్చుపెడ్తూ చిద్విలాసంతో పైలావచ్చీసుగా వుంటూవచ్చేడు.

అలా ఇలా కాలం గడుపుతూనే కన్నమూసి తెరిచేసరికి పాతికేళ్ళు గడిచిపోయాయి. అన్నిరకాల ధక్కామొక్కీలు తినేసరికి చివరికిలాగయితేనేం పరమేశాన్ని, శ్రీధరాన్ని ఆశ్రయించేడు వీరేశం.

ఉన్నట్లుగా వుండి "ఇక లేదామా!" అన్నాడు పరమేశం.

"అబ్బే, ఆ ధోరణేదో పూర్తిగా కొనసాగనివ్వండి" అన్నాడు బృందంలో ఒకాయన ఉత్సాహంతో.

"అబ్బో, ఇదెక్కడ! ఇది కొనసాగాలంటే పదేనిమిది కణుపులు గడవాలి" అని అతని ఉత్సాహానికి అడ్డుకట్టలువేస్తూ పరమేశం చిరునవ్వుతో లేచేడు. తక్కిన వాళ్లందరూ కూడా తప్పనిసరిగా లేచేరు.

ఎవరిమటుకు వాళ్ళు సెలవు తీసుకుని చెల్లాచెదరైపోగా పరమేశం, శ్రీధరం వాళ్ల వెంట వీరేశం నడుస్తూ వున్నారు. కొంత దూరం వెళ్లేక ఒకవంక పరమేశం మరో వంక శ్రీధరం, వీరేశం మళ్ళిపోయేరు.

"మరయితే, చివరంగోరూ! మనదంటూ ఇంక అంతూ అయిపూ అనేదే ఉండదా?" వీరేశం నిరాశగా అడిగేడు.

"అలా అధైర్యపడకూడదు వీరేశం! దేనికేనా కాలం కలిసిరావాలి. ఓర్పువన్నా ఓర్పువుకదా! ఈలోగా ఓదారి అంటూ కనుపించకపోతుందా ఏమిటి" అని ధైర్యం చెపుతూ శ్రీధరం సమాధానం ఇచ్చేడు.

ఇంతలో "ఈశేనూ! ఈశేమూ!" అన్న కేక వినబడింది.

వీరేశం తుళ్ళి తిరిగి చూసేడు.

"ఏఁవోయ్, రామ్మూర్తి! వస్తావేంటి రాక?" అని వీరేశం ఆ కేకేసిన మనిషిని పలకరించేడు.

"ఓరి నీయింటపటారనా! మూఁడ్రోల ముద్దైన వయిందిగదరా నిన్ను బట్టుకుందికి," అన్నాడు ఆ మనిషి.

"ఇతగాడు మా రామ్మూర్తండి చీదరంగోరూ! పేరు ఎంకటాం — ఈరు చీదరంగోరు లే. మరైతే నువ్వొచ్చి నాల్రోజ లయ్యిందంటరా! ఏంజేస్తన్నా వీనాల్రోజ్ లమట్టీ?"

"ఏం జేస్తన్నాను, ఒకటే తిరుగుడు. ఊంర తిరిగినా, ఒప్పుర్నడిగినా సెప్పేనా? మన్యన్నట్టు మనూరు, ఈపూరిపేటలో ఓ సెపకూడా కాదురా ఈరేశూ!"

"మరేం టనుకున్నావ్! వది వరేగానీ, బయలెల్లేముంగల ఓ కాయితఁ వయ్యరా వంటరా?"

"ఏం కాయితఁ వెయ్యమురా! తిరపతికని బయలెల్లి వొచ్చేము. ఎట్టనూ వింత దూరం రానే వొచ్చాంకదా మెద్రాసుకూడా సూసి పోదాం లేఁవనుకుని అక్కణ్ణుంచిలా వొచ్చేసినాం. ఆ సెంటరల్ టేసనుకాడ కారు దించీసినాడు. వప్పట్నుంచి వొప్పుర్నడిగినా సెప్తేనా? ఈ మద్రాఁపట్టంలో ఈరేసంటే ఉప్పా, ఊరగాయా? ఆకరవు కలాగైతే నేం ఓ మారాజు సూపిచ్చాడులే."

వీరేశం పకపకా నవ్వడం మొదలెట్టేడు. వెంకటాంకి చిర్రెత్తుకొచ్చింది.

"నవ్వరా, నవ్వు! మా బతుకులు చూస్తే నీకు నవ్వులాటగానే వుంటాది. అది వరే గాని, వీ దెన్నాపట్టపుమద్రాఁపట్టంలో కులం తలా కూకోడఁవేనా, మనూరు రావడఁ వనేది వుందా? పాతికేళ్ళనుట్టి ఎలగెటేంది పాల్లూ? నీక నేనాబయలెలిరా. మీవోళ్లంతా ఒకటే దిగులుబడి గోలెడ్తన్నారు."

"వివిగో, ఎంకటాం! వింతకిమరింతవినా వరే ఈరో ఏసం ఎయ్యందే ఈరేసు మళ్ళీ మనూరు మొకంసూడ్డు. తెలిచిందా?"

"పోనేరా, మరీ వంత పట్టుదలవితే ఊరు మొకం నివు సూడమోక, ఓపట్టి వూరికేనా నీ మొకం సూపియ్యరాదంట్రా."

"వరేలే, వాలాగే" అన్నాడు. వీరేశం తగుసాయిలో ఈడుస్తూ. కానీ అంతలోనే ఉలుక్కుపడి "ఓరి పిడుగా! ఏంటన్నావూ? వూరు మొకం నే సూడకపోతే వూరికి నా మొకం సూపియ్యాలా? ఏందిరా నువ్వు నీమాట్లూనూ, పాతికేళ్ళనుట్టీ మెడ్రాసులో వుంటా ఈ మాత్రం మాట తిరకాసు తెల్సుకోలే ననుకున్నావుకదూ! ఒరేయ్! యీ ఏసాలన్నీ మద్దెగిర పనికిరావు. ఈరో ఏసం ఎయ్యాల—ఈరేసు మనూరు రావాల—తెల్సిందా? పటేనబట్టంటే ఏటనుకున్నావో?" అన్నాడు వీరేశం విసురుగా.

"ఏంరా ఈరేశూ! ఒక్క టడుగుతాను సెప్పావూ? పాతికేళ్ళనుట్టీ మెడ్రాసులో వుంటానే ఈరోఏసం ఎయ్యలేకపోయినా వంటే వింకా వొవుడురా నీమొకానికి ఈరో ఏసఁ వచ్చేది? వచలింతకే నువ్వేఁ నేనా పెయత్తనం నేసినావాన్నది నాకను మానం."

"వురేయ్! ఎంకటాం! వూరకేమాట్లు మిగిలినావంటే నాకు చిర్రెత్తుకొత్తాది. నీకనుమానఁ వంటావా? వీ యిదయంలో నీ కనుమానఁవో ఆడుగు. సెప్పకపోతే నీయిట్టం వొచ్చినకాడి కను వడాను. వంతేగాని మాట్లు మిగిలినావంటే పదూరుకు నేది నేదు. సెప్తన్నాను ఇను:

"ఈ వూరొచ్చినకాణ్ణించి అణ్ణీ ఈణ్ణీ అడిగి చూశాను; పెదపెద్దోళ్ళని బట్టుకుని బతిమిలాడేను. వేలాగేనా ఈరో ఏసం ఎయ్యాలన్న బట్టుతో పెతీ మనిసికీ వేదో రకఁవయిన ఎర జూపించినాను.

"ఏంజేసేనేంటి సెప్పు, ఒక్కడూ మన మాటినని కాడికి. వికవిలా నాబం నేదను కున్నాను. పీల్లులో వున్న పెక్యాతకవి, పెక్యాత డవిరెక్టరు, పెక్యాత కెమెరా మాను వింకా పెక్యాతలయినోళ్ళందర్నీ బట్టుకున్నాను. ఆళ్ళందరికీ ఎన్నెన్నో ఆకలు సెప్పినాను; వీరు రూపాయలు ఎరలు జూపినాను; వీది గావలన్నా ఇత్తన్నాను. అంతతో పోకుండా ఆళ్ళకి బాదాంగీర్లిప్పించినాను, బాదాం అల్వాల్ తినిపించినాను. మరీ ఒక్కోడు ఒక్కో మనిసి "నాకు గేవుజాన్ గావాలనీవోడు; వుంకోడు దానిమ్మగింజలజాన్ గావాలనీ వోడు. అయినా ఇప్పించినాను. వొప్పుడేవుడు ఏది గావాలన్నా నేదనకుండా ఇప్పించినాను గానీ నాబం?

"వీఁనాబం నేకపోయినా అకే నానా లంటావా? ఓ మాల్నొంచింకా అక పీకు తానే వున్నాది. అందుకనే ఆళ్లలో ఒకళ్ళకొవ్వా కనిపించి 'టూడియోకెళ్ళాం' అన్నానితే ఈరోజా న్నూలున్నారే సో భోగట్టావ్ జెరుయ్యొద్దు నేతలిక వరే లెమ్మని బయలెల్లేవోణ్ణి, తీరా బయలెల్తలికి అద్దికారు గావాలనీవోడు. గవును మొంటు కారులో పోతే బావల్లబ్బులో వరిపోదు కాడికి అద్దికారు కావాలంటే అదే పోయింది లెమ్మని అద్దికారులో అళ్ళట్టఁ వచ్చినట్టు తిప్పినోణ్ణి.

"ఇయ్యన్నీ వింది లేఁ అడగనోడికే నాబం గానీ అడిగినోడికల్లా ఏలు గుమ్మరించినాను. ఒక్కడేనా తిన్నా కాడికి యిస్ వాకం సూపితేనా! వొవుడిమట్టా కాడు అంతిన కాడికి లంకించుకుని పోయినోడే. అళ్ళ వాపాన్ని అళ్ళే పోయిడుక; మనపాపకతి మనఁ విలా వున్నాం.

"ఆకరువుకి పేనఁ విసిగేసిపోయింది. చీదరంగోర్ని వరమేచంగోర్ని నమ్ముకుని అల్లాకాళ్ళటుకున్నాను. 'పాలపొట్ట జాన్కీ వంట దల్చుకోవాల ఈరేశూ!' వని వరమేచంగోరు వుపదేసం సేసినారు. వరమేదం



కాల్గేట్ తో
శుభ్రముగా తోమినచో
మీ పండ్లు, చిగుళ్లు
భద్రముగా నుండును!

శాస్త్రోక్తముగా తయారు చేయబడిన కాల్గేట్ టూత్ బ్రష్ చాల సులభముగా పండ్ల సందులలోకి పోవును....లోపలిభాగమును, వెలుపలిభాగమును చాల శుభ్రముగా తోమును....మెత్తగా తోమినచో చిగుళ్ళను గట్టి పరచును: కాల్గేట్ టూత్ బ్రష్ వాడి మీ పండ్లను, చిగుళ్లను జాగ్రత్తగానుంచండి.

3 సైజులు * పెద్దలకు * చిన్నవారికి
* పిల్లలకు * పసిపిల్లలకు
* గట్టివి * ఓమాదిరివి * మెత్తనివి.

లభించును: డీలక్స్ ఆరోగ్య దాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగాని లేదా మామూలుగాగాని

సుందరమైన ప్లాస్టిక్ పిడిమీద శాశ్వతంగా వుండేటట్టు శుద్ధి చేయబడిన నైలాన్ కుచ్చులు బిగించబడినవి.




భారత దేశములో కెల్ల అత్యుత్తమమైన టూత్ పేస్టులు చేయువారిచే తయారు చేయబడినవి!

# మై చిలవర్ జూబిలీ ★

గోరంటే కొంపల్లో వసుకుసేవుకు అరు నిజంగా బగమంతుడే, ఏటనుకున్నావో! నిప్పుడు దెల్పిందా. ఈరేసు వెలా పెయత్నం సేసినాడో?"

"నాకు దెలీకడుగుతానుగానీ ఈరేసూ! ఈళ్ళందరికీ యిలా ఏలకేలు కుమ్మరించి డబ్బు కరుసుసేసినావుగందా, అడక్పెట్టి ఓ పిలిముకంపెనీ ఎట్టుకున్నావంటే నువ్వే ఓ పిచ్చరు పొడ్డూసుసేసి ఆ పిచ్చర్లో ఈరో ఏసం ఏసుకునేవోడివిగాదంట్రా?"

"ఏందేంది! నిజంగా నాకు కళ్ళు దెరిసినావురా ఎంకటాం! యింతగాలం మనకీ బుద్దే బుట్టిందికాదురా పాడు బుర్రకి. నిప్పుడు పోయ్యిందేందిలే, రేపియ్యాలకీ కంపెనీ లెగదియ్యనంట్రా!"

ఇలా అనడంతో వీరేశం, వెంకటాంని శ్రీధరాన్ని వెంటబెట్టుకుని బసకి బయల్దేరేడు. అనుకున్నదే తడవుగా పరమేశాన్ని శ్రీధరాన్ని సంప్రతించి వాళ్ళ సలహా ప్రకారం వీరేశం ఫిలిం కంపెనీ స్థాపించేడు. వాళ్ళిద్దరూ చెప్పినట్టుగానే 'ఫిల్ములో వున్న పెక్యాలిటలంవర్నీ' వదలిపెట్టి సిసలైన మనుష్యుల్ని ఏర్పాటుచేసి పేపరువర్కు పూర్తిచేయించేడు.

పిక్చరు తియ్యడానికి మొదలు పెట్టే రోజున ప్రారంభోత్సవానికి బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేయించేడు. లంకంతపందిరి వేయించి పెదవేదిక కట్టించేడు. "అదెచ్చకోపన్నేసం అవ్వేక మనంకూడా మాటాడతానని పురోగ్రాములో ఎయ్యించండి చీదరం గోరూ!" అని చెప్పి ఆహ్వాన పత్రికలు అచ్చువేయించేడు.

ఫిల్ములో వున్న ప్రొడ్యూసర్లూ, ఆర్టిస్టులూ, టెక్నీషియన్సు, అసిస్టెంట్లు, లైట్ బోయిస్, ప్రొడక్షన్‌బోయిస్‌తో సహా అందరికీ ఆహ్వానపత్రికలు పంపేడు. వూర్లో వున్న ప్రముఖుల్ని ప్రఖ్యాతుల్ని పిలిచేడు. మూడు రోజులు అట్టహాసంగా ఉత్సవం ఏర్పాటు చేయించేడు. భరతనాట్యం, పాట కచ్చేరీ, కూచిపూడి భాగవతం, తోలుబొమ్మలాట, నాటక ప్రదర్శనలు, విందులు, వినోదాలతో రెండు రోజులు ఖుషీగా గడిచిపోయేయి.

మూడో రోజున కెమెరా స్విచ్ఆన్ చేసేక ఉపన్యాసాలు ప్రారంభమయేయి. పురప్రముఖులూ ఫిల్ములో వున్న పెద్దలూ అందరూ ఎన్నో విధాలుగా కొనియాడేరు. అధ్యక్షోపన్యాసం అయిన తరువాత చిటచివరికి వీరేశం లేచి మైకు ముందు నుంచుని ఉపన్యాసం ఆరంభించేడు.

"అన్నలారా! అక్కలారా! సోదర సోదరీమణులారా! అందరికీ వందనం, మీ కందరికీ అరిన్ను. ఇప్పుడీడ సేరిన పెద్దలూ చిన్నలూ అందరూ గొప్పగొప్ప ఉపన్యాసాలాలకించినారు. సేనామందిరి సేనాసేనా సంగతులు సెలవిచ్చినారు. అల్లంతా ఉపన్నేసాలిత్తూ, ఇషుమంటి ఉచ్చారం, శాస్త్రరదీచ్చ వున్నోల్లుండబట్టే ఫీలు పెద్ద దవుంది కనక ఇంకా విషుమంటోల్లొచ్చి పట్టినకే ఫీల్డు ఇంకా పెద్ద దవుద్దని సెప్పినారు. నయితే నా నయిడియావుకి బుట్టిన సంగతి ఒకటి మనవిసేత్తాను. నదేంటంటే విషుమంటి ఉచ్చారం వున్నోళ్ళు మటుకు ఫీల్డులోకి రావద్దు. ఎందుకంటారా. నాను మెడ్డాసొచ్చిపాతికేళ్ళయ్యింది. ఎందరి సుట్టూనో తిరిగినాను. ఏలకేలు డబ్బు కరుసుసేసినాను. అయినోడికీ, కానోడికీ కూడా డబ్బు ముట్టజెప్పినాను. ఒక్కడూ నా మాట వినిపించుకున్నోడు లేడుకీ నాకు సాయంసేసినోడూ లేడు. మరీ పంతానికి నిలేసడిగితే 'నీకు బాద సరిగా రాదు, ఈరోకి పనికిరావన్నారు. ఎక్కిరించేరు. కొందరోతే పాటకి పెదేలెట్టినట్టే మాటకి కూడా పెదేలదేతోలా. అంతటా తిరగాలోసించినానే సెకబొయ్యిందు. ఆకరుకు సొంతంగా కంపెనీ లెగదిసి ఈరో ఏసం ఏసుకుంటేగాని దిక్కులేకపోయ్యింది. ఎందుకని ఉచ్చారం వున్నోళ్ళంతా ఈరో ఏసం ఎయ్యగలంత డబ్బు కరుసుసేసుకోలేరు కనక ఫీల్డులోకి రావద్దంటున్నాను. నికను పెతీ మనిసికీ ఉచ్చారం పావదు. ఎందుకని మా కంపెనీలో కొత్తోళ్ళందరికీ చాన్సులియ్యాలని తలిసేం. ఫీల్డులో వున్నోళ్ళంతా అట్టగే సేసి నట్టయితే ఫీల్డు ఇంకా పెద్దదవుద్దని మనవి సేత్తున్నాను. పట్టినబట్టు ఇదవకంటా పాతికేళ్ళకి ఇలాగైనా ఫీల్డులో సేరగలిగినందుకు చంతోసంగా చిలవర్ జూబిలీ సేసుకుంటూ మిమ్మల్నందర్నీ పిలిసేను. మీరందరూ వొచ్చి ఈ పండగ సూనాల్లూ జెయప్పెదం సేసినందుకు వందనాలు. మరుంటాను. సెలవు. ★


ఇది మీకు ప్రసిద్ధి పొందే అవకాశము

"మీరు కూడ సినిమా తార కావచ్చును"

కాంపిటీషన్ పోటీలో పాల్గొనండి

ఇంకా వివరములకోసం

మీ "హేజ్‌లైన్ స్నో" వ్యాపారిని నేడే కలుసుకోండి

లేదా దిగువ చిరునామాకు వ్రాయండి

"యూ టూ కెన్ బి ఎ స్టార్" కాంపిటీషన్

పోస్టు బాక్సు నం. 6532, బొంబాయి 26



కాంపిటీషన్ ముగింపు : తేది 15-11-58

"హేజ్‌లైన్ స్నో"